క్లుప్తంగా

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, పీడీలు

ధర్మవరం: ఎస్‌జీఎఫ్ హ్యాండ్ పోటీల్లో పట్టణంలోని యశోద పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని డైరెక్టర్ రవీంద్ర, పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సోమవారం వారు అభినందించారు. ఈ నెల 8 నుంచి 13 వరకు జరిగిన హ్యాండ్‌బాల్ ఎస్‌జీఎఫ్ బాలురు, బాలికల పోటీల్లో అండర్–14 విభాగంలో గిరిచరణ్, మోక్షిత్ రాజ్‌నాయక్, అండర్–17 విభాగంలో తేజసాయిరెడ్డి, తన్మయశ్రీ, అండర్–19 విభాగంలో హరిణి, జనప్రియ ప్రతిభ చూపి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు.

జేసీని కలిసిన పీఆర్‌టీయూ నేతలు

పుట్టపర్తి: నూతన జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్‌ను పీఆర్‌టీయూ నాయకులు సోమవారం కలెక్టరేట్ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జేసీని కలిసిన వారిలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామకష్ణారెడ్డి, జిల్లా నాయకుడు రజనీకాంత్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కూలిన ఇల్లు

బత్తలపల్లి: ఇటీవల కురిసిన వర్షాలకు గోడలు నెమ్ము తీసుకుని ఇల్లు కూలిపోయిన ఘటన చీమలనాగేపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రామిరెడ్డి వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఇల్లు కారింది. గోడలన్నీ నెమ్ము తీసుకుని సోమవారం కూలిపోయింది. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇంట్లోని సామగ్రి దెబ్బతిన్నాయి. రూ.లక్ష దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఓబుళపతి

ధర్మవరం అర్బన్: కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని గుట్ట కిందపల్లికి చెందిన ఓబుళపతి సోమవారం సాయంత్రం భార్య కోమలాదేవితో ఇంటి విషయంలో గొడవపడ్డాడు. మనస్తాపానికి గురైన ఓబుళపతి కేతిరెడ్డి కాలనీ వద్దకు వచ్చి విషపుద్రావకం తాగాడు. స్థానికులు గమనించి అతడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల ఆధీనంలో చిన్నారులు



వరుణ్, తరుణ్

కదిరి టౌన్: కదిరికి చెందిన ఇద్దరు చిన్నారులు రైలు ఎక్కే సమయంలో తప్పిపోవడంతో పోలీసులు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. వరుణ్, తరుణ్ అనే అన్నదమ్ములు తమ అమ్మమ్మ ఊరు పాకాలకు రైలులో వెళ్లి.. అక్కడి నుంచి కదిరికి తిరిగి వచ్చే క్రమంలో తప్పిపోయారు. వీరిని అక్కడి పోలీసులు విచారించగా.. తమది ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర కుమ్మర వీధి అని చెప్పారు. అయితే తల్లిదండ్రులు శ్రీలక్ష్మి, మోహన్‌రాజుల ఫోన్ నంబర్లు చెప్పలేకపోయారు. దీంతో పాకాల పోలీస్ స్టేషన్‌లోనే పిల్లలను ఉంచుకున్నట్లు.. కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే కానిస్టేబుల్ నరేష్ (97016 85907)కు ఫోన్ చేయాలని, లేకపోతే తనను సంప్రదించాలని కదిరి పట్టణ సీఐ వి.నారాయణరెడ్డి సోమవారం తెలిపారు.

సూపర్ జీఎస్టీతో పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం

పుట్టపర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ సూర్యనారాయణ తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహనలో భాగంగా సోమవారం పుట్టపర్తిలో లేబర్, కామర్స్, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి సత్యమ్మ గుడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ కార్మికశాఖ అధికారి నరేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, సీఐ శివాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

కొత్తచెరువు: కొడపగానిపల్లిలో సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ విజయ్ కుమార్ హాజరై సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, చట్టాలు, శిక్షలు తదితర వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి యూపీఎస్ ఇన్‌స్పెక్టర్, బుక్కపట్నం ఎస్ఐ, కొత్తచెరువు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై కన్నెర్ర

- మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారు
- రాష్ట్రమంతటా విస్తరిస్తున్న నకిలీ మద్యం
- బెల్టుషాపుల ద్వారా పేదల ప్రాణాలతో చెలగాటం



ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణికి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ధర్మవరం: ప్రాణాలు తీస్తున్న నకిలీ మద్యంపై ప్రజలు కన్నెర్ర జేశారు. వైన్‌షాపులకు అనుబంధంగా అనధికారికంగా బెల్టుషాపుల్లో విచ్చలవిడిగా విక్రయాలు చేస్తూ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం ధర్మవరంలో ఆందోళన నిర్వహించారు. ఎస్‌బీఐ కాలనీ నుంచి ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా ఏర్పాటయ్యాయన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి నియోజకవర్గంలోనూ మద్యం విక్రయాలను ఆదాయ వనరుగా మార్చుకున్నారన్నారు. టీడీపీ బడా నాయకులు ప్రతి జిల్లాలోనూ నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని బెల్ట్‌షాపుల ద్వారా విక్రయించి పేద, మధ్య తరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర పాలనలో అక్రమంగా మద్యం విక్రయించడం ద్వారా టీడీపీ నేతలు రూ.5,200 కోట్ల దాకా సొమ్ము చేసుకున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణం నకిలీ మద్యం దందాను అరికట్టాలన్నారు. గ్రామాల్లో అశాంతి రాజేస్తున్న బెల్ట్‌షాపులను సమూలంగా నిర్మూలించాలన్నారు. ఇప్పటి దాకా నకిలీ మద్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలన్నారు. నకిలీ మద్యం వ్యవహారాన్ని సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. కార్యక్రమంలో తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణరెడ్డి, పట్టణాధ్యక్షులు నీలూరి ప్రకాష్, బాలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, పి.శ్రీనివాసులు, అప్పిరెడ్డిగారి సురేష్‌రెడ్డి, కమతం ఈశ్వరయ్య, అగిలే శంకర్‌రెడ్డి, చెలిమి రామయ్య, చౌడప్ప, దేవరకొండ రమేష్, బడన్నపల్లి నర్సింహులు, జిల్లా నాయకులు మాసపల్లి సాయికుమార్, షేక్ చాంద్‌బాషా, ప్రభాకర్‌రెడ్డి, గజ్జల శివ, తాడిమర్రి మనోజ్‌రెడ్డి, కరుణాకర్ నాయుడు వైఎస్సార్ విద్యార్థి విభాగ్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రాయల్, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం మండలాల కన్వీనర్‌లు సీపీ నారాయణరెడ్డి, రామాంజినేయులు, పోతుకుంట రామయ్య, మహిళా సంఘం సభ్యులు జయమ్మ, లక్ష్మీదేవి, జనీమా, కాంతమ్మ పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

- సర్కారు తీరును ఎండగట్టిన వైఎస్సార్ సీపీ నేతలు
- సీకేపల్లిలో ఎక్సైజ్ స్టేషన్ ముందు నిరసన



ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: నకిలీ మద్యంతో ప్రాణాలతో చెలగాటం ఆడతారా అంటూ వైఎస్సార్ సీపీ నాయకులు మండిపడ్డారు. నకిలీ మద్యంతో ఎందరో ప్రాణాలు కోల్పోగా...ఆయా కుటుంబాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మద్యాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతవై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం చెన్నేకొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు నకిలీ మద్యంపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కనగాపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి, రాప్తాడు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. తొలుత స్థానిక రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుంచి నకిలీ మద్యం వద్దు అంటూ ప్లకార్డులు చేతపట్టుకుని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. అక్కడ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం తయారీ కుటీర పరిశ్రమగా మారిందన్నారు. నకిలీ మద్యాన్ని అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని తెలిసినా ఎక్సైజ్ సిబ్బంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి సర్కిల్ పరిధిలోని రామగిరి, కనగానపల్లి మండలాల్లో ప్రతి గ్రామంలోనూ రెండు, మూడు బెల్టు షాపులు అధికార పార్టీ కి చెందిన వారు నిర్వహిస్తున్నారన్నారు. వీటివల్ల ఎందరో మద్యానికి బానిసలుగా మారి జీవితాలు కోల్పోతున్నారన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ ఫరూక్ ఆజాంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శంకరయ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, యువజన విభాగం అధికార ప్రతినిధి లింగారెడ్డి, వలంటీర్ల విభాగం అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, కనగానపల్లి జెడ్పీటీసీ మారుతీప్రసాద్, రైతు విభాగం అధ్యక్షుడు పెద్దిరెడ్డి, చెన్నేకొత్తపల్లి ఎంపీపీ మజ్జిగ అంజలి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల కన్వీనర్లు మీనుగ నాగరాజు, డోలా రామచంద్రారెడ్డి, సాకే వెంకటేష్, ఉష, వరలక్ష్మి, రజని, దివ్యశ్రీ, నాగజ్యోతిపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు



కూడలిలో నిరసనకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఫినెక్స్ గ్లోబల్ పాఠశాలకు అనుమతులు నిరాకరిస్తూ.. మూసివేయాలని యాజమాన్యానికి అధికారులు సూచించడంతో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు సోమవారం కూడలిలో ఆందోళనకు దిగారు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడవద్దని హెచ్చరించారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి అధికారుల నుంచి ఎలాంటి సమస్యలు లేకున్నా కొందరు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, రాజకీయ నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. స్థానికులు కాదనే కారణంతో ఈ పాఠశాలను అడ్డుకుంటున్నారన్నారు. తద్వారా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు కాకుండా ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలను ఇతర పాఠశాలల్లో చేర్పించాలని సూచించారని.. ఈ సమయంలో తామెక్కడ చేర్పిస్తామని తల్లిదండ్రులు ప్రశ్నించారు. ట్రాఫిక్ స్తంభించిపోవడంతో ఎస్ఐ సోమశేఖర్ కూడలికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. ఇక్కడ ఆందోళన వద్దని స్టేషన్‌కు వస్తే చర్చిద్దామంటూ సర్ది చెప్పారు. దీంతో ఆందోళన విరమించి స్టేషన్‌కు చేరుకున్నారు. తల్లిదండ్రులతో ఎస్ఐ మాట్లాడుతూ సమస్యపైన జిల్లా అధికారులను కలిసి వివరించాలని సూచించారు.

బెల్టుషాపులను నియంత్రించండి

ఓడీచెరువు : ఊరూరా, వాడవాడలా వెలసిన బెల్ట్ షాపులను నియంత్రించాలని, నకిలీ మద్యం విక్రయాలను వెంటనే ఆపాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా, ఏపి రైతు సంఘం నాయకులు రామచంద్ర సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు శివమ్మ, ఇతర నాయకులు శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: ఓబుళాపురంలో సోమవారం ఏఎస్‌ఓ డాక్టర్ కేఎస్ లక్ష్మీనరసింహశర్మ ఆధ్వర్యంలో వేరుశనగ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. కృష్ణమూర్తి పొలంలో 3.470 కిలోల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో వీఏఏ చిగిచెర్ల నాగార్జున, పలువురు రైతులు పాల్గొన్నారు.

సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలి

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తిలో వినియోదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు నరేష్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు సంఘం సభ్యులతో కలసి సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా ప్రధానకార్యదర్శి రామిరెడ్డి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహ పునఃప్రతిష్ట

ధర్మవరం రూరల్ : ముచ్చురామి గ్రామంలో సోమవారం భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. భక్తులు హాజరై కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

నిందితులను శిక్షించాలి

పుట్టపర్తి టౌన్: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ఘటన వెనుక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా

సంక్షిప్త సమాచారం

అధ్యక్షులు పలక ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎస్టీడీ నరశింహులు, ఫొటో సాయి, మడకశిర నరశింహులు, విశ్వనాథ్, గంగప్ప, రామాంజనేయులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

ధర్మవరం రూరల్: గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. సోమవారం రాత్రి ముచ్చురామి గ్రామంలో ఎస్ఐ శ్రీనివాసులుతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామ సభ నిర్వహించారు.

క్రషర్ ఏర్పాటు చేయొద్దు

ఎన్‌పీకుంట: సోమరాజుకుంట సమీపంలో గల నెమళ్లగుట్ట వద్ద క్రషర్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, గ్రామస్తులు తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. గ్రామపొలం సర్వే నంబరు 104 నుంచి 127 వరకు సుమారు 130 ఎకరాల పొలం ఉందని, ఇందులో గల నెమళ్లగుట్ట వద్ద 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఇందులో గ్రామానికి చెందిన పాడి రైతులు తమ పశువులను మేపుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ భూముల్లో ఓడీసీ మండలం కొండకమర్ల కు చెందిన ఎస్ఎల్ఎన్ఎస్ కంపెనీ వారు గ్రామస్తుల ప్రమేయం లేకుండా మైనింగ్ లీజుకు తీసుకొని క్రషర్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. క్రషర్ ఏర్పాటు చేస్తే ఇక్కడ హార్టికల్చర్ కింద సాగు చేసిన వివిధ పండ్ల తోటలు, వ్యవసాయ పొలాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆస్పత్రికి రిఫ్రిజిరేటర్ అందజేత

ధర్మవరం అర్బన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి రోటరీ క్లబ్ సభ్యులు చందా జయచంద్ర రూ.18 వేలు విలువ చేసే రిఫ్రిజిరేటర్ అందజేశారు.

సమస్యలు పరిష్కరించండి

ప్రశాంతి నిలయం: ప్రభుత్వ వైద్యశాలల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

మసీద్ నిర్మాణానికి భూమి పూజ

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో సోమవారం మసీద్ – ఏ– ఉస్మాన్ ఏ ఘని నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు.

మౌలిక సదుపాయాలు మృగ్యం



ఎస్సీ కాలనీ దారిలో నిలిచిన వర్షపు నీరు

బత్తలపల్లి: సంజీవపురంలోని ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇరవై ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ కాలనీలో 500 మంది పైబడి జనాభా ఉంది. అంతర్గత రోడ్లు, డ్రైయినేజీలు లేవు. వర్షం వస్తే వీధులన్నీ జలమయమవుతున్నాయి. కాటమయ్య కొండ మీద నుంచి వచ్చే నీరు కూడా కాలనీలోకి చేరుతోంది. గతంలో నీరు కిందకు వెళ్లిపోయేది. అనంతపురం–కదిరి జాతీయ రహదారి విస్తరణ సమయంలో రోడ్డు ఎత్తు పెరగడంతో నీరు ముందుకు సాగక కాలనీలోనే నిలుస్తోంది. రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని, రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గత బుధవారం సాయంత్రం, గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పలువురి ఇళ్లల్లోకి నీరు చేరి నిత్యావసర వస్తువులు, ఇతరత్రా వస్తువులు తడిసిపోయినట్లు తెలిపారు.

వర్షపునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోండి

సంజీవపురం ఎస్సీ కాలనీలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ మహేష్‌ను సీపీఐ నాయకులు కోరారు. సోమవారం ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో ఆయన్ను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, మండల సహాయ కార్యదర్శి గుండాల ఓబిలేసు తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

మద్యం దందాపై నోరుమెదపరేం?



కదిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా వస్తున్న మహిళలు, నాయకులు

- తయారీదారులను జైలుకు పంపించాలి
- కదిరిలో వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్

కదిరి టౌన్: యథేచ్ఛగా నకిలీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్నట్లు ఆధారాలతో సహా బయటపడినా పాలకులు ఎందుకు నోరు మెదపడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. కల్తీ మద్యం తాగి ఇంకా ఎంతమంది బలవ్వాలి.. ఎన్ని కుటుంబాలు వీధిన పడాలని నిలదీశారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మహిళలు సోమవారం కదిరిలో ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, పార్టీ మండలాల కన్వీనర్లు రవికుమార్‌రెడ్డి, ఆశోక్‌వర్ధన్‌రెడ్డి, మణికంఠనాయక్, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రాజేంద్రయాదవ్ మాట్లాడారు. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ నకిలీ మద్యం తయారు చేసి బెల్టుషాపుల ద్వారా విక్రయిస్తున్నా సీఎం చంద్రబాబు స్పందించడం లేదన్నారు. కదిరి ప్రాంతంలో వీధివీధినా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటంపై మండిపడ్డారు. ఉదయం 6 నుంచి రాత్రి 11.30 గంటల వరకు షాపులు, బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు సాగుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు సంపాదించిన సొమ్మంతా తాగుడుకు ఖర్చు చేసి, ఆరోగ్యాలను దెబ్బతీసుకుంటున్నారన్నారు. నకిలీ మద్యం తయారుచేస్తున్న కూటమి నాయకులను అరెస్టు చేసి జైలుకు పంపాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ సీఐ రామ్మోహన్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, గోపాలక్రిష్ణ, రామచంద్ర, షకీల్, రమేష్‌యాదవ్, బాబావలి, ఇర్ఫాన్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, లక్ష్మి, సలీమా, కనుమల విజయలక్ష్మి, రాజమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

ఎన్‌పీకుంట: నకిలీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఓంసింహ మద్యం దుకాణాదారులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను సోమవారం సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం బాటిళ్లను స్కాన్ చేసి మద్యం నాణ్యతను పరిశీలించారు. మద్యం నమూనాలను చిత్తూరులోని ల్యాబ్‌కు పంపిస్తామని, అక్కడ నకిలీ అని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కేతిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు



గుమ్మళ్లకుంటలో కేక్ కట్ చేస్తున్న బగ్గిరి బయపరెడ్డి



కేక్‌కట్ చేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి



ముదిగుబ్బలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ధర్మవరం: మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కేతిరెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కేతిరెడ్డి సోదరుడు వెంకటకృష్ణారెడ్డి కట్‌చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు షేక్ చాంద్‌బాషా, బడన్నపల్లి కేశవరెడ్డి, చెలిమిపెద్దన్న, కేతా లోకేష్, కడప రంగస్వామి, చింతా యల్లయ్య, మేడాపురం వెంకటేష్, నల్లబోయినపల్లి నర్సింహారెడ్డి, రాయపాటి రామకృష్ణ, ఎస్పీబాష, కత్తె ఆదిలక్ష్మి, బ్రహ్మ, అత్తార్ జిలాన్, కేశగాళ్ల క్రిష్ణ, కత్తెపెద్దన్న, బొమ్మన్న, మట్టిద్దుల కేశవరెడ్డి, బడన్నపల్లి నర్సింహులు, చెన్నంపల్లి తిరుమల, నియోజకవర్గ నాయకులు బగ్గిరి బయపరెడ్డి, ఇందుకూరి నారాయణరెడ్డి, దామానుపల్లి సుధాకర్‌రెడ్డి, బండి వీరనారప్ప, తాడిమర్రి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేతిరెడ్డి జన్మదిన వేడుకలు

ధర్మవరం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం 9వ వార్డు లింగశెట్టిపాళ్యంలోని శ్రీ త్రిలింగేశ్వరస్వామి ఆలయంలో కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే 17వ వార్డులో చేనేత నాయకులు, కార్మికులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.

బత్తలపల్లి: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బత్తలపల్లి మండలంలోని వెంకటగారిపల్లి, ఈదుల ముష్టూరు, గుమ్మళ్లకుంట ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఎంపీపీ బగ్గిరి బయపరెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి తదితరులు మాట్లాడారు. కేతిరెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా రావాలని సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయలు కొట్టారు.

కేతిరెడ్డి జన్మదినం.. కార్యకర్తల సంబరం

ముదిగుబ్బ: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినం సందర్భంగా ముదిగుబ్బలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, నియోజవర్గ మహిళా సంఘం అధ్యక్షురాలు జయమ్మ, నాయకులు మీ–సేవ చంద్ర, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేయాలి



జీసీఆర్ కేరళ మోడల్ స్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ జాన్ రెడ్డెప్ప

గాండ్లపెంట: నిబంధనల మేరకే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలని పెనుకొండ డివిజన్ డిప్యూటీ డీఈఓ జాన్ రెడ్డెప్ప పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేశారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. డీఈఓ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ, అక్షర, జీసీఆర్ కేరళ మోడల్ పాఠశాలలతో పాటు రెక్కమానులోని శాంతినికేతన్ పాఠశాలను డిప్యూటీ డీఈఓ సోమవారం తనిఖీ చేశారు. ఫీజుల వివరాలను పాఠశాల యాజమాన్యాలు నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని తెలిపారు. మౌలిక సదుపాయాలను బట్టి పాఠశాలలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే సమయంలోనే ఫీజులు నిర్ణయిస్తారన్నారు. అందుకు అనుగుణంగానే ఫీజులు వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.క్రిష్ణానాయక్ పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించండి

ఓడీచెరువు : స్వచ్ఛ భారత్ కార్మికులకు 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్వచ్ఛ భారత్ కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.